భార్య ఎందుకు?

రచయిత:
శ్రీ మానాపురం అప్పారావు పట్నాయక్



వేంకటేశ్వర పబ్లిషింగ్ హౌస్
రాజమండ్రి

సూచన

భార్య ఎందుకు ?— భర్త శాంతికొరకు పాటుపడడం ఆమె ధర్మమా ?— లేక భార్యాత్వం సార్థకం చేసుకొనడంకోసం భర్తను వెన్నంటి కట్టుకొన ప్రయత్నించడం ధర్మమా ?—

చేయని నేరానికి శిక్షఅనుభవించడంకూడ ఉంటుందా ?— అల్లా అనుభవించిన శిక్షకు ప్రపంచం సానుభూతి చూపకలుగుతుందా ? అనే ప్రశ్నలను ఆధారంగాతీసుకొని ఈ యితివృత్తం వ్రాయబడింది— ఇహ చదువండి—

ఇట్లు,
మీ మానాపురం

[illegible] చదువులు [illegible]
[illegible] నరసులు లేవన్నా!

భర్తను త్రిప్పుకోడానికి బంధవిముక్తుని [illegible] చేయవచ్చును. భర్తను తనవానిగా చేసుకోవడమే [illegible] ధర్మం కాలిపోనూ! చంద్రంమీద నేరములు చెప్పలేను [illegible] నిజం చెప్పడం నేరములక్రింద ఎలావస్తాయి! సాటిస్త్రీని పాపం [illegible] రక్షించికాపాడాను. తనభర్తపరాయిస్త్రీని కోరుతూన్నాడంటే [illegible] సహించి ఊరుకోనగలదు? మీరు అక్కడకు వెళ్ళబడకుండ [illegible] నాకు కావలసినది. మిమ్మలను అపుటకు యింతకంటె [illegible] నాకు అగుపడదు."

"ఛీ! పిశాచీ! భార్య ఎందుకు? భర్తపట్ల పగతీర్చుకోడానికా! [illegible]గాపురంలో మంట వెలిగించావ్. ఇహ చంద్రం జీవితమంతా ఆ [illegible]టలో మాడి దహించిపోతుంది. ఏమిచేయాలి! నామూలంగా ఆమె [illegible]లా చిక్కులు పాలుకావడం నాకిష్టంలేదు! ఆమెసుఖమయ సంసా[illegible]ంలో విషం చిలుకబడింది. ఆమెను రక్షిస్తాను. ఆమె కళంకితకాదని [illegible]జం చేస్తాను. ఆమెను రక్షిస్తాను. ఆమెను ఆదరించవలసినదిగా ప్రార్థి[illegible]స్తాను." అంటూ, శ్యామలరావు అక్కడనుంచి పిచ్చివానిలా పరు[illegible]గెత్తాడు.

"నమ్మండి. ఆయన సోదరసమానుడు."

"చెప్పనక్కర్లేదు. అంతా విన్నాను. నీవు యిక్కడనుంచివెళ్ళ[illegible] నీకు ఆత్మ సౌందర్యముందని ఆశించి ఆనందపడ్డాను. నీవు అందాల పాలరాతి బొమ్మవు. నీలో—"

"ప్రభూ!" అంటూ ఆతని పాదములు పట్టుకొంది చంద్ర. ఆతను పాదంతో ఆమెను విదలించి మంచంమీద కూర్చున్నాడు లక్ష్మణబాబు.

ఎదుట తలుపు తెరువబడింది.

[redacted] సోదరి. ఆమెదేవత. ఆమెను [redacted]

"ఇంకనూ ప్రత్యక్షంగా కూడ మభ్యపెట్టదలచు [redacted]

"ప్రభూ! నమ్మండి. ఆమెదేవి. ఆమె అగ్నికంటే [redacted] రాలు. ఆమెకు నావల్ల కళంకం రాబోతూందంటే సహించలేను. [redacted] లేనిచో ఆమెకుకూడ కలుగడం నా కిష్టంలేదు. నావల్లనే మీ [redacted] మధ్య ఈ తుపాను, ఈ ప్రళయం నాతో ఆగిపోతూంది." [redacted] శ్యామలరావు తనమొలలోని రివాల్వరునుతీసి తనగుండెకు గురిపె 'ఢాం' అని పేల్చుకొన్నాడు.

"డాక్టర్! పొరపడ్డాను. చంద్రంను యిప్పుడు నమ్మగ తూన్నాను."

"మొదటిలో ఆమెనునేను ప్రేమించినమాట నిజం. ఆ మీతో వివాహం తరువాత ఆమె నన్ను సోదరునుగనే భావిం

ఆమెను పూర్వంవలె ప్రేమించగలనని నాచేతిలోచేయిఉం

"ప్రేమిస్తూన్నాను. ఆమె నా దేవి."

"సంతసం. ఏదీ. నాచెల్లిలిచేయి నీచేతిలో ఉంచనియ్యి. అంటూ చంద్రంచేతిని అతనిచేతిలో ఉంచి రెండుచేతులను తన మీద ఉంచుకొని కండ్లుమూశాడు.

అతని ఆయువు అనంతవాయువుల్లో కలసిపోయింది కాబోలు. ఇహ ఆతడు తనపెద్దకండ్లరెప్పల్ని తెరువలేనే లేదు.

సంపూర్ణం

అవంతీ ప్రెస్ - రాజమండ్రి. L. No. 10009/43. 31-8-45.

"ఓ!—సుందరం! వచ్చావా?—"

"కబురుచేశావట కదూ?—"

"అవును. నీకోసమే ఎదురుచూస్తున్నాను."

"ఏమిటా రాచకార్యం!—ఏమి మాట్లాడవలసివచ్చింది?—"

"నీకు ఎగతాళి—నాకు మనోవేదన—"

"మనోవేదన!—దేనిని గూర్చి?—"

"తెలియనట్లు మాట్లాడకు సుందరం!—

"తెలియకపోయినా తెలిసినట్లు మాట్లాడాలా?—"

"అబ్బా!—నా నోటివెంట పదేమారులు చెప్పించాలనిచూడడం తప్ప నాకోసం శ్రమపడి, ప్రయత్నించి ఫలింపచేయాలని చూడవు కదా!—"

"శ్యామ్!—ఎందుకు చెప్పు ఆ పిచ్చిఉత్తరాలు!—వాళ్ళ తండ్రి కంటపడితే యింకఏమైనా హద్దుఉంటుందా?—"

"హృదయభారం తీర్చుకోడానికి ఆ ఉత్తరం పంపాను. అందు గురించే చంద్రం ఏమందో తెలుసుకోడానికి ఆతృతగా నీకోసం కబురు చేశాను."

"ఏమంటుంది?—నీ సాహసానికి మొదటభయపడినా తరువాత సమాధానపడి నవ్వుకొంది—"

"రైట్! చల్లనిమాట చెప్పావు. నా గుండె చల్లబర్చావు—"

"ఇంతమాత్రానికే యింత చల్లదనాన్ని అనుభవిస్తున్నావా శ్యామ్!—"

భార్య ఎందుకు?

"ఆమె నన్ను తలచుకొని నవ్విందంటే అదేతృప్తి. నాలోబాధను అర్థంచేసుకొందంటే అంతకంటెనాకు ఆనందం ఏమికావాలి!—"

"ఆ!—అర్థంచేసుకొంది. కాని—యిహముందు అలాటి త్తరములు వ్రాయకూడదని కూడ తెలుపమంది."

"ఆమెకు యిష్టంలేనట్టుగా మాట్లాడిందా?—"

"ఇష్టంలేకపోతే నీకు అంతటి చొరవకు అవకాశమిస్తుందా?—ఆ వెంటనే నీ ఉత్తరం ఆమె తన తండ్రిఎదుట పెట్టదూ?—"

"ఐతే—మరి ఎందుకా శాసనం?—"

"తనతండ్రికి తెలుస్తే ప్రమాదిస్తుందని—మగవాడి సాహసం ఆడదానికి ఉండదుగా!—"

"అవసరంవస్తే స్త్రీ సాహసం పురుషులకుఉండదని కవులవ్రాతలు నీవు చదువలేదూ?—"

"ఉత్తరమే అక్కర్లేదు. ఆమె ప్రసన్నహృదయంతో నాకు అభయమిచ్చినట్లు నీద్వారా వార్తవచ్చిదంటే చాలు—"

"ఆ అవకాశంతీసుకొని ఎక్కడోచేటాడి పట్టుకొని మాట్లాడి ఆమె పరువు తీస్తావ్—"

"అదేమిటి సుందరం?—ఆమెపరువు నా పరువుకాదా?—"

"వినుశ్యామ్!—నీమీద చంద్రకు ఎంత అనురాగం ఉందో నాకు తెలుసు. కాని—ఆమెకు అంత ఈడువచ్చినా మగవారితో మాట్లాడే సాహసం తక్కువ. నీమాటలు నేను చెపుతూంటే లజ్జతో ఆమె తల లేవనేలేవదు—"

"ఐతే—చంద్రంతో నేను స్వయంగా మాట్లాడే అవకాశంచూప అరికట్టడానికేనా నీ ఈమాటలు?—"

"బాగుంది వరస!—నీతోస్వేచ్ఛగా కలసిమాట్లాడడానికి వేశ్య అనుకొన్నావా?—తలిదండ్రుల చాటుపిల్ల. వయసుతోఉంది. నీతో

మాట్లాడుకొన్నట్లు ఆమెత౦డ్రి చెవినిపడిందంటే ఇహ ఆమె బ్రతుక గలదా?—"

"నిజంగా అనురాగమేఉంటే మాట్లాడకుండ ఆగగలదా?—చూడు—సుందరం!—ఆ సమావేశపరచడం నీచేతిలోఉంది. నిన్ను ప్రార్థిస్తున్నాను—ఆమెను కలుసుకొను అవకాశం చూపమని ఆమెను కలుసుకొనే విధానముల యోచనలతో వేగి పోతూన్నాను. నీవు నాకు సహాయపడాలి సుందరం!—నామనస్సు—నా జీవం—చేతులలో ఉంచుతూన్నాను. అది నిలిపి కాపాడుతావో—కూలద్రోస్తావో నీదేభారం."

"శ్యామ్!—వెర్రివాడవు అవుతూన్నావు. చంద్రం మగవాడితో మాట్లాడలేని ముగ్ధ" ఆమెకు నీయందు మనసుఉన్న మాట్లాడ సాహసించలేదు. ఆమె అందాలదేవి. ఆమెను వివాహంచేసుకొన ప్రయత్నించడంలో విలువఉందికాని.దొంగకలయికలవల్ల ప్రయోజనమేముంది?-"

"ప్రయోజనమా?—ఆ ప్రయోజనం ఏలా చెప్పగలను?—చంద్రంను కలుసుకొని ఆమెతో మాట్లాడువరకు నా హృదయంవేగిరపడుతోంది. వాదనచేస్తే సమాధానం చెప్పలేను సుందరం—"

"బాగుంది!—హృదయం వేగిరపడుతోందని కలుసుకోవడం—మనసు కోరుతోందని మీదపడడం. అదేనా!—నీవేగిరపాటు!—"

"సుందరం!—అలాజరుగదని ప్రమాణంచేసి చెపుతున్నాను. ఆమె తండ్రితో మానాన్నగారికిగల ప్రాతవిరోధములు నీకు తెలుసుకదా!—ఆ విరోధములు మా ప్రేమకుఅడ్డురాకూడదని స్వయంగా హెచ్చరించి వాగ్దానం అందుకొనడానికే నా కలయికకు ప్రయత్నం—"

"అదిఏలా సాధ్యమౌతుంది!—ఆమె యిల్లుకదలి యితరచోటులకు వెళ్ళదుకదా!—"

"వాళ్ల స్వంతకారులో ఏదోమిష కల్పించుకొని మీయింటికి రాలేదూ?—"

"ఆమెను అంత యదేచ్ఛగా విడునరు. అవసరంలేని తావులకు ఆమెను వెళ్ళనివ్వరుగా__!"

"ఏమిచేయాలి మరి!__"

"నేను ఏమిచేయగలను?__"

"నీకాళ్ళు పట్టుకుంటాను. సుందరం!__ఏదో నాకు విధానం సూచించి పుణ్యంకట్టుకోవాలి. ఇహ ప్రయత్నములతో వేగిపోలేను. ఆమెకోసం ఎంతటిసాహసానైనా చేయవెను దీయను— ఈ అంధకారములో నీవు నా దీపికవు. నీవల్లనే చంద్రం నాదికావాలి. ఆమె నీ మాట సహాయంతో నన్ను చేరగలదు__"

"ఉత్తరం వ్రాయడంలాంటి సాహసంచేస్తే బాగుండను."

"అందుకే రహస్యంగా కలుసుకునేసాధనం నాకు ఎరుకవన్ను."

"రేపు కనుగొని చెపుతాను."

"లేదు. ఇప్పుడే చెప్పాలి. జామిచెట్టుకొమ్మమీదించి వాళ్ళతోట లోనికి దూకివస్తే?__"

ప్రమాదం వస్తుందేమో భయంగా ఉంది."

"నీవు అనుకొంటూన్నంత భయంఏమీ ఉండను. కనుచీకటి వేళలో ఎవరు కనబడనే కనపడరు. పుణ్యంకట్టుకో సుందరం!__"

"అబ్బా!__ఏమిటా తొందర!—"

"అదే చెప్పరాని ఆతృతతో కూడిన వేగిరపాటు నన్ను కాల్చి వేస్తూంది."

"సరే—కనుచీకటిలో మల్లెపందిరి నీడలోఉండు ఆమెనుతీసుకొని వస్తాను__"

"సుందరం!—నిజమా?__చూడు!__నీమేలు నేను మరువను—"

"మీ ఇద్దరివల్ల కలిగిన పిల్లకు నాపేరుపెట్టాలి మరి__" అంటూ కొంటెగా నవ్వి సుందరం అక్కడనుంచి పరుగెత్తుకొని పోయింది—

సుందరం చిన్నప్పటినుంచి చంద్రంగారియింటిలో పనిగత్తెగా పని చేస్తూఉంది. పేరుకి పనిగత్తె అయినా వారియింటిలో స్వంతమనిషి లా నేతిరుగుతూంటుంది. సుందరం వయసు పాతికసంవత్సరములుంటాయి. చంద్రంతండ్రి అనంతంగారు ఆమెకు స్వయంగా వివాహం చేసి ఒక యింటిదానిని చేశారు. ఆమె తనభర్తతో కాపరంచేస్తూ పగలు అనంతం గారి యింటివద్దనే పనిచేస్తూ వారి ఆవరణలోనే యిప్పటికీ జీవిస్తూంది.

చంద్రం అనంతంగారి ఏకైక ముద్దుకుమార్తె. ఆమెకు వయసు పదునెనిమిది వత్సరములుంటాయి, నిగ్గులు తేరిన తుమ్మెద రెక్కల్లాంటి నల్లతల ఎత్తుపల్లముల అందంతోనూ—శృగారచూపులను సూచించే పెద్దకండ్ల చలనంతోనూ—బంగారుచాయను ధిక్కరించే పచ్చని శరీర మెరుగులతోనూ చంద్రం సువర్ణపోతవిగ్రహంలా అగుపడేది. ఆమె ముహంలో ఆనందజ్యోతి ప్రసన్నరూపములో కలకలలాడుతూన్నట్లు అగపడుతుంది. కవులువ్రాసే స్త్రీ వర్తనలు ఆమెనుచూచిన తరువాతనే అర్ధంఅవుతాయి. ఆమెనడకలో భంగిమములు—చూపులో విశిష్టత— మాటలో మార్ధవం ఆమెకుపెట్టని భూషణములుగా ఎదుట ప్రతిహృద యంలోనూ అంతులేని ఆకర్షణను పెంపొందిస్తాయి.

చంద్రంఅంతటి అందగత్తియో అంతటి హృదయసౌందర్యవతి. ఆమెముగ్ధత్వంలోకూడ నూతనత్వం అగుపడుతూనే ఉంటుంది. తండ్రితో మాట్లాడునప్పుడుకూడ ముగ్ధత్వంతో కూడిన ముక్తసరి మాటలతో అవసరమైన మాటలనే మాట్లాడి ఊరుకొంటుంది. అందుచేతనే చంద్రం అవూయిక హృదయ యని తండ్రి పలుమారు ఉబ్బరిస్తూ అమెను తన ప్రాణపదంగా చూచుకొంటారు.

చంద్ర సదా తన సౌందర్యమునకు వన్నెలు దిద్దుకొంటూ అద్దం ముందు కూర్చొనడం, ఊసుపోవడానికి ఏవో నవల్సు చదవడంతప్ప వేరు పనిలేదు. రాజ్యాలను పాలించే రాణిలాగ చంద్రం సుఖాల్ని అనుభ

విస్తూ తమయింటపనిచేసే దాసీలతో కులాసా సంభాషణలతోనూ—ఆటపాటలతోనూ కాలం గడపేది—

ఏకాంతంగా గదిలో కూర్చున్నప్పుడు చంద్రం తలుపు బిగించుకొని అద్దంలో తన సొగసును చూచుకొని తానే సిగ్గుపడుతూ దోబూచు లాడుతుంది. తన రొమ్ములఅందాన్ని, పమిట చిన్నమడతల ఎత్తునుంచి అందంగా అగుపడేలా పదేమారులు సర్దుకోవడం—జాకెట్టు రెక్క చేతుల్ని జబ్బమీదికిలాగి సరిచేసుకోవడం—మునివ్రేళ్ళతో ముంగురులు వెనుకకు సర్దుకొంటూ నవ్వుకోవడం తమాషాగా—ఆనందంగా ఉండేది ఆమెకు. విచారం ఎరుగని సుఖాలలో తేలిపోయేఆమెకు అప్పుడప్పుడు ఏదో చెప్పలేని వెలితికనబడి తియ్యని యోచనలతో ఆమెమనసు 'జివ్వు' మనేది. ఆ బాధ భరించలేనట్టు అరక్కిడ్డు కన్నులతో స్ప్రింగ్ కాట్ మీద వెల్లకితలపడుకొని సూన్యంలోకిచూస్తూ ఏవోయోచనలలో మునిగిపోయేది.

శ్యామలరావు వయసుకూడ యిరువదిరెండు సంవత్సరములకు మించిఉండదు. సన్నంగా కటింగ్ నూగుమీసముల అందంతో పచ్చని శరీరచ్ఛాయ కలిగి మొదటిచూపులోనే ఉన్నత వంశీయుడని చెప్పకుండానే స్పష్టపడుతుంది. అతనితండ్రి దుర్గారావుగారికి సాలుకి యిరువది వేలు రాబడి వచ్చే భూవసతులున్నాయి. ఆరాబడులు వసూలుచేసుకోవడంతప్ప ఆయనకు మరియొకపనిలేదు. దుర్గారావుగారి బంగళా కూడ అనంతంగారి ప్రహరి బంగళాకు ప్రక్కగనే ఒకేవీధిలోవున్నాయి. అనంతదుర్గారావుగార్లకు ఎప్పుడోకగిలిన పోట్లాటలకారణంగా యిప్పటికినీ మాట్లాడుకొనకుండ పరస్పర కలహాల్ని పెంపొందించు కొంటూన్నారు.

అనంతంగారి కుమార్తె చంద్రం తమతోటలో ఆడుకొంటూ ఉండడం చిన్నప్పటినుంచి చూస్తూ, ఆమెను వనలక్ష్మిగా పోల్చి కొన్ని

ఖ్యానములుకూడ ఉద్రేకపూర్వంగా వ్రాసి పత్రికలకు పంపేవాడు. అవి అచ్చుపడివచ్చినప్పుడు ఆ పత్రిక ప్రతులను సుందరండ్వారా చంద్రంకు ఒక కాపీని పంపుతూ ఆమెపట్లతనకుగల అభిమానాన్ని ప్రకటించుకొనేవాడు. కాని—సిగ్గుతో చంద్రం మాత్రం ఎట్టి సమాధానములుకూడ పంపేదికాదు. శ్యామలరావు తనమేడమీదనుంచి ఉద్యానవనములో తిరుగుతూండే తన్ను కనిపెట్టిచూస్తూన్నట్లు తెలుసుకొన్నప్పుడు బెదరిన లేడిలా పరుగెత్తుకొని పోయేది.

ఆ చెట్లక్రిందనుంచి ఆమె అలాపరుగెత్తడం ఎంతో హృదయానందంగా ఉండేది ఆతనికి.

తనచూపులతో ఆమెచూపులను కలుపుకొన ప్రయత్నించే ఆతని ఆశలు ఫలించనికారణంగా శ్యామలరావు మనసులో చాల బాధను—విసుగును కూడ అనుభవించేవాడు. ఆమెను—ఆమెఅందాన్ని—చర్యల్ని సూచిస్తూ తన హృద్వేగాన్ని పత్రిక రచనలమూలంగా తెలియబరచుకొన్ని సానుభూతిని సూచించే మాటలు ఆమెనుంచి ఆతనికి అందేవి కావు.

తరువాత యం. బి. బి. యస్. పరీక్ష చదవడంకోసం ఆతడు పట్నంవెళ్ళడం ఐదుసంవత్సరములు తిరిగి రాకపోవడం జరిగింది.

ఇప్పుడు డాక్టరుపరీక్ష ముగించుకొని శ్యామలరావు విశాలపురం చేరుకొన్నప్పటినుంచి చంద్రంను చూడడమే పనిగాపెట్టుకొని మేడ దిగడం మానుకొన్నాడు.

ఇప్పుడు యౌవనపొంగులో ఆమె దేవలోకమునుంచి దిగిన దేవకాంతలా అగుపడేది ఆతనికి. ఆమెకు అగపడకుండ రహస్యంగ చూచే ఆతని కండ్లకు ఆమెరక్తంలోని ఆకర్షణ కళ్ళలో అనేక కళలతో ప్రకాశిస్తూ క్రొత్తకాంతులను వెదజల్లుతూండడం ఆతనిరక్తంను కరడుకట్టించేటి పని కలుగుతూండేది ఆతనిలో. వయసులు ఎదిగే ఆమెశరీర నిగ

నిగల అందాన్ని—బుజంక్రింది ఛేతిమెరపును,—నవ్వేప్పటి తెల్లనిపలువ రసశృంగారాన్ని—ఆ ఎర్రనిజాకెట్టుపైన మెరసే కంఠాన్ని చూస్తూ నిమిషాలలో శ్యామలరావులో మధురమయ తుఫానులేచి ఆతనిని మతిభ్రమణము కలిగిన పిచ్చివాడను చేసినట్లయ్యేది.

ఆమెను తనభార్యగా చేసుకొనడానికే యిప్పటి ఆతనిప్రయత్నమంతాను.

మొదటినుంచి చంద్రం శ్యామలరావులను కలుప ప్రయత్నిస్తూండే సుందరం ద్వారానే శ్యామలరావు మరల ప్రయత్నములు సాగిస్తూన్నాడు.

చంద్రంను కలుసుకొన అవకాశంచూపమని సుందరంను అనేకరీతుల ప్రార్థనా పూర్వకముగా కోరాడు శ్యామలరావు.

తమతండ్రుల పరస్పరవైరములు తనకోరికలకు ఆటంకపడతాయేమో అన్న సంశయం పొడచూపినప్పుడు శ్యామలరావు భీతితో వణకిపోయేవాడు.

దైవనిర్ణయం ఏలాఉందో!

౨

"వద్దు సుందరం—నాకు భయం."

"భయం ఏముంది!—నీకుతగినవరుడు. ఆతడు మొదటినుంచి నిన్నే కోరుతూన్నాడుకదా!—"

"ఆతనితో కలుసుకొని మాట్లాడ ధైర్యంచాలదుకదా నాకు!-"

"మొదటిలో అలానే ఉంటుంది. ఒక్కమారు మాట్లాడకలుగుతే నీకు యిహా ఆసిగ్గు ఉండనేఉండదు—"

"ఆమాట తలచుకొంటే గుండెలు కొట్టుకొంటూన్నాయి సుందరం—"

"చంద్రం! నిజంచెప్పు. ఆతడునీకు యిష్టమైన వాడేనా?—"

"——"

"చెప్పు, చంద్రం!—ఆతడు నిన్ను మనసార ప్రేమించి నీకోసం తపిస్తూన్నాడు. ఆతడు నీ ప్రేమతో ఆడుకోవాలని వేయిదేవుళ్ళను ప్రార్థిస్తున్నాడు. దేవుళ్ళనేకాదు—చివరకు నీ సమావేశం సమకూర్చడం కోసం నన్నుకూడ ప్రార్థిస్తూనేఉన్నాడు." అని సుందరం చెపుతూంటే చంద్రం సిగ్గుతో తలవంచుకొని చిన్ననవ్వు నవ్వుకొంది.

"చంద్రం!—పాపం ఆతడు నీకోసం పిచ్చివాడు అవుతూన్నాడు. నీవే ఆతని ప్రాణమనీ, నీవులేని జీవితం దుర్భలమనీ ఏవో విడవకుండ చెప్పే ఆతని మాటలు నాకు జ్ఞప్తికిరావు. ఆతడు నీకోసం పడే ఆవేదనకు నాకు జాలివేస్తుంది—"

"సుంధరం అక్కా!—నాన్నగారికి వారి తండ్రితో విరోధం కదా!_మా కలయిక వారికి తెలుస్తే కోపిస్తారేమో!—"

"ప్రేమకు యివన్నీ ఆటంకములా?—శ్యామలరావు నిన్నే వివాహం చేసుకొన స్థిరపరచుకొన్నాడుకదా!—"

"అందుకు నాన్నగారు వప్పుకొంటారని నీకు నమ్మకంఉందా అక్కా!—"

"ఏం?—శ్యామలరావుతండ్రి మీతండ్రితో సరితూగేధనవంతుడు కాదనా?—పైగా శ్యామలరావు అందగాడు_విద్యావంతుడుకూడ. ఆతడు మొన్ననేగా పట్నంనుంచి పెద్దడాక్టరుగా తిరిగివచ్చాడు. అట్టివానికి నిన్నుయిచ్చుటకు మీతండ్రి ఎంతమాత్రము వెనుదీయడు మీ పరస్పరప్రేమకు మీ తండ్రికూడ సంతసపడవచ్చును—"

యిక్కడకు పంపే నిశ్చయంతోనే ఉన్నాడు. మీ తండ్రిని ఒప్పించే బాధ్యత నీమీద ఉండడంచేత శ్యామలరావు నీతో మాట్లాడకోరుతున్నాడు—"

"ఈ విషయంగూర్చి నాన్నగారితో నేను మాట్లాడగలనా?—"

"నీవే మాట్లాడనక్కరలేదు. అంతఅవసరం వచ్చినప్పుడు తగిన విధంగా మీ అమ్మగారి చెవిని వేసేవేస్తాను. కుమార్తె ముద్దుచెల్లించ ఏ తలిదండ్రులకు ఉండదంటావ్'—"

"ఎన్నడూ ఎగసంపడి మాట్లాడ ఎరుగని నేను ఆయనతో యిప్పుడు మాట్లాడసాహసించలేక పోతూన్నాను—"

"నీవుమాట్లాడనియెడల ప్రాణం వదులుతా నంటూన్నాడు—" అని సుందరంచెప్పుతూంటే చంద్రం శ్యామలరావుయొక్క దివ్యసుందర విగ్రహాన్ని మనసులో తలచుకొంటూ సిగ్గుతోతలవంచుకొంది. వీస్తూన్న గాలిలానే ఆమెలోని ఊహాలు గమ్యస్థానం లేకుండ మధురంగా విహరిస్తున్నాయి. ఆ యోచనలతో కండ్లుమూసుకొని నవ్వుకొంది.

ఆమె నవ్వులో ఎర్రని పెదవులమీద క్రొత్తతళుకు తొలకరించి నట్టు అగుపించింది సుందరానికి. ఆనవ్వులోని ఆశక్తిని అర్థంచేసుకున్న సుందరం కూడ వంచుకొన్న చంద్రం తలను ఎత్తినవ్వింది—

"నువ్వుకూడ దగ్గరఉంటే ఆయనతో మాట్లాడగలను. లేకుంటే నా నాలుక కదులదేమో కూడ."

"రేపు ఆతనితో ఏకాంతంగా గదిలో కబుర్లు చెప్పుకొన్నప్పుడు కూడ నా సహాయం అవసరం ఉంటుందనుకొంటాను!—"

"అబ్బా!—ఊరుకో అక్కా'—అలాంటిమాటలు అంటే అసలే రాలేను—"

"ఈ ముగ్ధత్వం అంతా మొదటిమాటు మాత్రమే లే!—" పద చంద్రం!—పాపం ఆతను తోటలో మనకోసంచూస్తూంటాడు. ఆలస్యం

[illegible] శ్యామలరావు [illegible] మాట్లాడ [illegible]

"మీ అమ్మాయిగారు వాళ్ళ నాన్నగారితో నేను మాట్లాడగలనా?—"

"ఏదో మాట్లాడడానికి వీలులేదు. అంతఅవసరం వచ్చినప్పుడు తగిన అర్థంగా మా అమ్మగారి చెవిన వేసేస్తాను. కుమార్తె ముద్దుచెల్లింప ఏ తల్లిదండ్రులకూ ఉండదంటావ్!—"

"ఎప్పుడూ ఎన్నోరకపడి మాట్లాడ ఎరుగని నేను ఆయనతో ఇప్పుడు మాట్లాడ సాహసించలేక పోతున్నాను—"

"నీవుమాట్లాడని మొదల ప్రాణం వదులుకొంటా నంటున్నావే—?" అని సుందరం చెప్పగానే చంద్రం శ్యామలరావుయొక్క దివ్యసుందర విగ్రహాన్ని మనసులో తలచుకొంటూ సిగ్గుతో తలవంచుకొంది. వీస్తూన్న గాలిలోనే ఆమెలోని ఊహాలు గమ్యస్థానం లేకుండ మధురంగా విహరిస్తున్నాయి. ఆ ఊహలలో కండ్లుమూసుకొని నవ్వుకొంది.

ఆమె నవ్వులో ఎర్రని పెదవులమీద క్రొత్తవలపు తొలకరించి నట్టు అగుపించింది సుందరానికి. ఆ నవ్వులోని ఆశక్తిని అర్థంచేసుకున్న సుందరం కూడ నవ్వుకొన్నది. చంద్రం తలను ఎత్తినవ్వింది—

"నువ్వుకూడ దగ్గరఉంటే ఆయనతో మాట్లాడగలను. లేకుంటే నా నాలుక కదలదేమో కూడ."

"రేపు ఆతనితో ఏకాంతంగా గదిలో కలుసుకొని చెప్పుకొనేప్పుడు కూడ నా సహాయం అవసరం ఉంటుందనుకొంటానే—"

"అబ్బా!—ఊరుకో [illegible]—"

"[illegible] మాగ్గత్యం అంతా మొదట మాట్లాడు [illegible]—" [illegible]

చేసిన ప్రతినిమిషం ఒక యుగంగా గడుపుతూంటాడు ఆయన—"

"నాచేత సాహసాన్ని చేయిస్తూన్నావ్ సుందరం—"

"ఇదికూడ ఒకసాహసం అనిపించుకోదు. యౌవనదశలో చిన్న ఘట్టములన్న మాట. పెండ్లి అయినతరువాత వెనుక జరిగిన యిట్టిరహస్య సమావేశాలు చెప్పుకోవడంలోనే ఆనందముంటుంది. ఇట్టిసమావేశాలు మనదేవతల పురాణాల్లోకూడ మనము వింటూనే ఉంటాము. శ్రీకృష్ణుడు రుక్మిణి కొరకు—"

"అవన్నీ యిప్పుడు ఎందుకు అక్కా!—జరుగవలసిన కార్యం కొరకు యోచించు—"

"అప్పుడే కార్యం కోరుతూన్నావా!—పెండ్లికాకుండానే కార్యం కోసం అప్పుడే నీవు తొందరపడుతే—" అని సుందరం అంటూండగనే సగం మాటలతోనే ఆమెను ఆపి చంద్రం—

"ఛీ!—ఆపాడుభావంతో నేను మాట్లాడలేదు—"

"మరి?—" అంది విరగబడి నవ్వుతూ సుందరం—

"జరుగవలసిన ముందు విధానం యోచించమన్నాను. నీవుఅలా హేళనచేసి నవ్వితే నాకుమరింత లజ్జాకలుగుతుంది. నేను అందుకే వచ్చుటకు భయపడుతూన్నాను—"అంది. చంద్రంకొంచెం అలిగినకంఠంతో—

"నావద్దనే నీకు భయమా?—నీమంచిచెడుగులు నావికావా? నీ ఆనందం నాదిగాచూసుకొనే గదా ఈ నాప్రయత్నం!—అప్పుడే చీకటి పడుతోంది. పద చంద్రం—" అని సుందరం ఆమెచేతిని పట్టుకొని ముందుకి త్రోవదీస్తూంటే చంద్ర ఆటంకం లేకుండానే ఆమెవెంట నడచి పోయింది.

చేతులకు అందే ప్రక్కకొటన్ను కొమ్మల్ని వంచుతూ వనదేవత లాగనడచి వస్తూండే చంద్రంను దూరంనుంచే చూచిన శ్యామలరావు జానిచెట్లు ఛాయలలోనికి తప్పుకొని హృద్వేగముతో కొట్టుకొనే

గుండెను పదిలపరచుకొంటూ అందబోయే అదృష్టానికి ఉవ్విళ్ళూరు తూన్నాడు.

"సుందరం అక్కా!—ఇంకా ఎక్కడికి వెళ్ళాలి మనం!—"

"ఈ మల్లెపందిరి దగ్గరనే ఉండ మన్నాను."

"మల్లెపందిరి క్రింద ఎవరునూ లేరే!—ఓవేళ మనరాకఆలస్యమై ఉండడంచేత వెళ్ళిపోయి ఉంటారు."

"అలా జరుగదు. నేను ఆ దొడ్డివైపు గేటువరకువెళ్ళి చూచి వస్తాను. నీవు యిక్కడనే ఉండుచంద్రం—"

"వేగం రావాలి. తొందరగా మనం తిరిగివెళ్ళనిఎడల నాకోసం యింటిలో చూస్తారు."

"ఇప్పుడే వస్తాను—" అంటూ సుందరం దక్షిణంగానడచింది.

జామిచెట్టుఛాయలలో ఉన్న శ్యామలరావుకి హస్తసాంజ్ఞచేసి రహస్యంగా ఏమో మాట్లాడి సుందరం ముందుకి నడచిపోయింది.

తాయిలంకోసం పరిగెత్తే చిన్నపిల్లాడిలాగ శ్యామలరావు తొందరగా చంద్రం కూర్చున్న వేపుకి స్పీడ్ గా నడిచాడు. పాదధ్వనిని విన్న చంద్రం వెనుతిరిగిచూచింది.

శ్యామలరావు పెదవులమీద నవ్వును చిలికిస్తూ ఆవేపుకేనడచి వస్తూండడం చూచింది చంద్రం.

వలలో చిక్కుకొన్న ఆడలేడిలా చంద్రం తన విశాలనేత్రము లను నాలుగుమూలలకు త్రిప్పుతూ బిడియంతో సుందరంరాకకోసం చూస్తూంది.

శ్యామలరావు చిన్ననవ్వుతో ఆమెముందుకివచ్చి నిలచాడు.

చంద్రం తలఎత్తి అతనివంక చూచి, మాపుమళ్ళించుకొనిసిగ్గుతో తలవంచుకొంది.

సిగ్గుతో జేవురించి ఎర్రనౌతూన్న ఆమెబుగ్గల సౌందర్యంఅతనిని

గిలకొట్టినట్టయింది.

ఐదు నిమిషములు నిశ్శబ్దంగా ఒకరిఎదుట ఒకరు నిలచిపోయారు చంద్రం సిగ్గుతో తలఎత్తనేలేదు.

ఆతని కండ్లుమాత్రం ఆమె సిల్కుజాకెట్టుమీదికి 'స్టయిలిష్' జుట్టు ముడిమీదికి జరుగుతూన్నాయి.

బిగువుగా లోసబాడీలో బంధింపబడిన ఆ నున్నని రొమ్ముల మధ్య శిరస్సుపెట్టికొని హాయిగా కండ్లుమూసుకోవా లనిపించింది ఆతనికి. ఈ కోరికలతో ఆతనిగుండె మరింత వేగంగా కొట్టుకొంటూంది. ఆతనిలో ప్రళయవాయువులా మోహశక్తి నిముషనిముషానికి వేయిరెట్లు అధికమౌతూ ఆతనిలో చీల్చేట్టు విజృంభించింది

వెనుకకు పోతూన్న కంఠధ్వనిని పట్టి బలవంతాన పెద్దదిగా చేసి ధైర్యంగా—

"చంద్రం!—ఇన్నాళ్ళకు నీతో కలుసుకొనే అదృష్టం కలుగచేసిన నీదయకు నా ధన్యవాదాలు—"

"అలా అనకండి. నాకు ధైర్యంచాలకనే యిన్ని దినాలు ఉపేక్ష చేశాను—"

"ఇప్పటికైనా నీకు అనుగ్రహం కలుగడం నా అదృష్టం. ఈ తృప్తితో మొదటిలో నీకోసంపడిన శ్రమలు మరచి పోగలను."

"——"

"చంద్రం!—నిన్ను ప్రేమించినది మొదలు నిన్ను చూడకుండ ఒక్కరాత్రికూడ నిద్రపోలేకుండా ఉన్నాను. నిన్ను దొంగచాటుగా మా మేడమీదనుంచి చూస్తూనేఉంటాను. నీవు నన్ను గుర్తిస్తే పరు గెత్తుకొని పోతావని రహస్యంగా చూస్తూ సగం తృప్తిలో జీవితం దొర్లించుకొంటున్నాను. నీ నామస్మరణతప్ప అన్యములు నాతలపునకు రానేరావు. నిన్నుతలచుకొంటూ రాత్రులు జ్వరంకాచినట్లు ఒకచే

బాధతో దొర్లుతాను—" అని శ్యామలరావు జాలిగా చెప్పుకొం టూంటే చంద్రం తలవంచి చిన్నగా నవ్వుకొంది. అనవృష్టిని వాన కురిసినట్లు చుట్టుకు ఉపయోగమునకు సిద్ధంగా ఉన్న విడచిన పుష్పాలు ముఖాలెత్తి చూచాయి ఆ కొంపవాక—

"చంద్రం!—నాబాధ నీకునవ్వుగా వుంది. నాబాధలో పదో భాగం నాగురించి నీవు ఉంటే ఈపాటికి నీప్రేమలో అనంతలోకాలు సృష్టించనూ!—"

"ఆడదానను. సాహసము ఎరుగనిదానను. నేను ఏమిచేయు గలను?—"

"ప్రేమఉంటే—ఆప్రేమలో ఏమైనా చేయుగలిగేశక్తి వస్తుంది. అసలు నాపట్ల—నీకు—"

"మీయందు నాకుకూడ అధికానురాగం ఉందని ప్రమాణం చేసి చెపుతున్నాను. మీరు నాగురించి చేసే ప్రయత్నములు,—తెపించే వివరాలు ఎప్పటికప్పుడు వింటూనే ఉంటాను. మీ మాటలు వినడంలో నాకు ఎక్కువఆనందంగా కూడ ఉంటుంది. కాని—మన తండ్రుల పరస్పర విరోధములు మన ప్రేమకు అడ్డుకాగలవేమోఅన్నది. గుండెలో ఉత్సాహాన్ని చంపుతూంటాయి—అనిరాశతో మనసు రాయిచేసుకొని కోరికల్ని కాల్చి, నశింప చేసుకొంటూన్నాను—"

"చంద్రం!—నీవు నాదానవు. మనప్రేమను యిహాఎవరును వేరు చేయలేరు. మా తండ్రిచేత పట్టుదలగా మీ నాన్నగారిని అడిగించే పట్టుదలతో యున్నాను. అవసరమైనప్పుడు మీ నాన్నగారితో వెను దీయకుండ చెప్ప సిద్ధంగాఉండాలి నీవు— "అని శ్యామలరావు చెపు తూంటే పెద్దకండ్లతోనే వింటూంది ఆతని మాటలు చంద్రం. ఆతని మాటలకు 'సరే' అన్నట్లుగా తలఊపింది. ఆమెచూపులు క్రమక్రమం గా మచ్చికపడినట్లు అగుపడుతూనే ఉన్నాయి.

ఆమె పెద్దకండ్ల దొంగచూపు పెదవుల దగ్గరకు రమ్మన్నట్లు పిలుస్తూన్నట్లనిపించాయి శ్యామలరావుకి—

"వాగ్దానంచేయి చంద్రం—నీవు నాదానవని—అంటూ" ఆమెకు మరీదగ్గరగా జరిగి చేయి చాచాడు.

"నామాటను నమ్మలేక ప్రమాణమును కోరుతూన్నారా మీరు!—"

"చంద్రం!—తృప్తికోసంమాత్రమే అడుగుతూన్నాను. నాజీవితం స్వర్గమయం చేసుకొనబోయే ఆనందంలో అర్థిస్తూన్నాను. నీవాగ్దానాన్ని నిన్ను నమ్మాను. నీవే నాజీవిత మధురమయ నావకు చుక్కానివి—" అని ఏమో వెర్రిగా వరసగా ఉద్రేకంలో అతడు అంటూంటే మంత్రింప బడిన దేవకాంతలా ధైర్యంగా భరించలేనట్లు అతనివంక చూచింది. ఆ బరువుని అర్థంచేసుకొన్న శ్యామలరావు ఆమెకు తనశరీరం తగిలేలా దగ్గరగాచేరి నిలచాడు.

ఆ స్పర్శతో ఆమెశరీరం జలదరించింది. ఆమెలో ఎన్నడూ కలుగని మార్పుతో ముహం జేవురించి అతనివంక తేరబార జూచింది. మధురంగా నరాలు లాగుతూండడంచేత కాబోలు నెమ్మదిగా హాయిగా బరువుగా కళ్లుమూసింది చంద్రం.

రావు నెమ్మదిగా ఆమెబుజాలమీదికి ఎడమచేతిని పోనిచ్చి దగ్గరకు లాగుకున్నాడు.

వలవాసన తగిలిన లేడిలా చట్టున స్మృతిని తెచ్చుకొని అతని చేతులను వదలించుకొని దూరంగా నిలుచుంది ఆమె.

"చంద్రం!—అలాభయపడ్డావేం!—కోపంవచ్చిందా?—"

"క్షమించండి. అప్పుడే యిలాజరగడానికి నామనస్సు అంగీకరించదు—"

"భయం ఎందుకు చంద్రం!—నీవు నాదానివికదా!—"

"నియమం ప్రకారం మన వివాహమే అయితే నేను మీ చరణ దాసి నేఅవుతాను__దాసి నేకాదు__ప్రాణాన్ని కూడ మీకు అర్పిస్తాను—కాని—ఈలా నీచమార్గంగా మీకు లొంగి పోను__లే"

"కాగలదానికి యిప్పుడే నాతో కలసి ఉండడంవల్ల పాపం ఏమొచ్చింది చంద్రం!__నీమనసే నిన్ను భయపెడుతూంది—"

"క్షమించండి. ఇట్టి అవినీతిపనులకు నామనసు సాహసించలేదు ఏమో పాపంచేస్తున్నట్టుగనే నాహృదయం__"

"చంద్రం!—నన్ను నియమములతో కట్టివేస్తూన్నావ్."

"అవును. మర్యాద—ఆచారము__కట్టుబాట్లు" యివి మనుష్యులకుచుట్టూ గాలిలో ప్రాణవాయువులవలె కాచుకొని ఉంటాయి. ఆనియమములను వదలి తప్పుదారిని నడవ తొందరపడితే మనకేగాక మనతల్లి దండ్రులకుగూడ కళంకం అనేపేరుతో మననేరం వారిని శిక్షిస్తుంది. మనవల్ల తలిదండ్రులు నిందలపాలుగాకూడదు. సక్రమంగనే. మనవివాహం జరుగడం మంచిది. అందులకు నేనుకూడ సర్వవిధముల ప్రయత్నములో నిలుస్తాను. క్షమించండి—ఇట్టి తొందరపనులకు నన్ను. ప్రేరేపించకండి__"

"చంద్ర!—నీవు ఆత్మసౌందర్యమును కూడ కలిగిన దానవు. నీ పట్టుదలకు నేనుకూడ సంతసపడుతూన్నాను. రేపటినుండియే నా ప్రయత్నంలో నేను ఉంటాను."

"మీప్రేమను మరచిపోలేను. మిమ్ములనే కోరుతూన్నాను. తొందరపడకండి. భగవంతుని అంగీకారం పొందగలిగినప్పుడే మన కలయిక నీడనిడిలాయి, శాశ్వతంగా ఉండిపోతుంది. అట్టి శాశ్వత కలయిక కోసం ప్రయత్నించడం ఉచితం__"

"ఈదురుగాలిలో మంటలవలె ప్రజ్వరిల్లే శక్తుల్ని అణచిపెట్టు కోవడం నాకు దుస్సాధ్యమౌతోంది. ప్రతిరాత్రి ఏహోమధురస్వప్నాలు

లను గడుటూ నీకోసం తపించని నిమిషంలేదు. నీవుకూడా కాలనియమము అనే హద్దులతో దూరంగా ఉంచుతూన్నావున్నను. పెండ్లి ముందుకూడ నిన్ను కలుసుకొనే అదృష్టం యిహమూదు ప్రతిదినా కలుగుతుందని ఆశించాను. కాని—యిప్పుడు ఆ ఆశను వదలుకొని పెండ్లి ప్రయత్నములోనే—"

"ఈ కలయికలో మనకుసుఖం ఎక్కడ ఉంటుంది!— ఓమూల నీవుచేసేపని పాపం అని మనసు అరుస్తూంటే సుఖాన్ని ఎక్కడ అనుభవించగలుగుతాను!—విచారపడకండి. ఎప్పటికప్పుడు మీకుకోరిన వేళలలోయిక్కడనే కలుసుకొని మాట్లాడుతూంటాను. కాని—ఆకలయికలో మీకు శరీరసుఖాలను అందచేయలేనని చెప్పుతూన్నందుకు క్షమించ వేడుతున్నాను."

"అక్కర్లేదు. నీవుకనబడి అప్పుడప్పుడు స్వేచ్ఛగా, ఆనందంగా హృదయంనిండిన ప్రేమతో మాట్లాడిన చాలును. అదే తృప్తి. అంతటితోనే ఆగ గలను—"

"నేను వెళ్ళుటకు అనుజ్ఞ యివ్వాండి. చాలఆలస్యమైంది. అవసరమైనప్పుడు సుందరంచేత వార్తపంపుతే విధిగా వస్తాను—"

"మంచిది. నాప్రేమను మరువనని నాచేతిలో నీచేయిఉంచడం కూడ పాపమే అవుతుందా చంద్రం!—" అన్నాడు దీనంగా ఆమెను ఏదో అర్థించే కంఠధ్వనితో—

"శ్యామ్!—నన్నునమ్మండి ఇదిగో—మీచేతిలో చేయిఉంచుతున్నాను." అంటూ చంద్రం అతనిచేతులో తనచేతిని ఉంచింది. శ్యామ్ ఆమె మెత్తనిచేతిని తన చేతితో నొక్కాడు—

"శ్యామ్!—చేతిని వదలండి. నేను వెళ్ళాలి. మనలను ఈ స్థితిలో ఎవరైనా చూస్తే బాగుండదు—" అంది తనచేతిని అతని చేతిలోనుంచి లాగుకొనే ప్రయత్నం లేకుండానే—

"వెడతావా చంద్రం!—మళ్లీ నీ కలియిక ఎప్పుడో!—"

"మీరు కోరిన మరుక్షణాన్నే మిమ్ములను కలుసుకొంటానని వాగ్దానం చేశానుకదా!—వెళ్ళనివ్వండి—"

"వదలలేకుండా ఉన్నాను. అందిన అదృష్టాన్ని జారవిడచు కొన్నట్టు మనసు బాధపడుతోంది—"

"ఎప్పటి కప్పుడు కలుసుకొన స్థిరపరచుకొన్నప్పుడు యిహ దిగులు ఎందుకు!—మీరు ప్రయత్నంలో ఉండండి. మీ నాన్నగారిచేత మా తండ్రిని అడిగించు—"

"తప్పక అలానే జరుగ గలదు—"

"ఇలా చేతులు కలపి నిలువడం మంచిదికాదు. నన్ను వెళ్ళనివ్వండి—"

"వెడతావా చంద్రం?—"

"ఏమిచేయాలి నేను!—క్షమించండి. బాధ్యతను మరచి చరించడం మంచిదికాదు—" అని ఆమె హెచ్చరిస్తూ దిగులుగా చుట్టూ చూస్తూంటే శ్యామలరావు ఆమె చేతిని నెమ్మదిగా విడుస్తూ—

"సరే—చంద్రం!—నా ప్రేమను నీవు మరువకూడదు—" అని అక్కర్లేని మాటలతో ఆమెను హెచ్చరిస్తూంటే—చిన్ననవ్వుతో ఆలిని నుంచి తప్పించుకొని, చుట్టూఅలముకొంటూన్న చిమ్మచీకట్లలో చంద్రం అదృశ్యమై పోయింది.

శ్యామ్ ఆమె నడచిపోయిన వైపుకు చీకట్లను చీల్చుకొంటూ ఆశగా చూచాడు ఐదునిమిషాలు. అనిబిడాంధకారంలో ప్రకృతి నల్ల తెరలు తప్ప ఆతని కండ్లకు మరిమొకటి అగుపడనేలేదు—నెమ్మదిగా తిరుగుముహం పట్టాడు శ్యామ్—

3

"ఏమైంది!—మీతండ్రిగారు ఈ వివాహానికి వప్పుకోనని గట్టిగా చెప్పారటకదూ!—"

"అవును. ఎంత చెప్పినా మొండిపట్టు పడుతూన్నారు. ఏమిచేయాలి! నీవే చెప్పసుందరం!—"

"నీతండ్రిసంగతి నాకు బాగా తెలుసు. పట్టుదలను నెగ్గించుకొన చూచే వ్యక్తి ఆయన. ఆయన నీకోరికకు అనకూలంగా వర్తించరని అప్పుడే తెలుసు. కాని, నీవు ఆయనను ఒప్పించగలనని అప్పుడు అంతగా చెప్పిన మాటలువిని కొంత నమ్మాను—"

"సరే—యిప్పుడు నేను చేయవలసిన విధానం?—"

"విధానానికి ఏముంది. మీ తండ్రి వారితో సంబంధమునకు నియ్యకొనుటలేదని అనంతంగారికి మొన్ననే తెలిసింది. అది ఆయనకు పరాభవముగా ఎంచి కుమార్తె ఎదుట చాల నొచ్చుకొన్నారట—"

"అది నిజమా?—"

"ఆ. ఆడపిల్లను కన్న తలిదండ్రులు ఎంతటి శ్రీమంతులైనా పరాభవములకు తలవగ్గాలి కాబోలునని కూడ ఎత్తిపొడుపుగా ఆయన చంద్ర ఎదుటనే స్వగతంగా అనుకొన్నారట. తనవల్ల తండ్రి అలా నొచ్చుకోవడం చంద్రంకు భరింపరాని బాధగాఉంది. నీ హెచ్చరికల వల్లనే నీమాటలకు లొంగి నీతోనే తనపెండ్లి కావాలని తల్లిద్వారా కూడ తండ్రికి ఎరింగించింది చంద్రం. అందుకు ఆయన కుమార్తె ముద్దు చెల్లించకోరికతో విధిలేక ఊరుకొన్నారు. అందుమీద చంద్రంను మీ నాన్నగారు అడగవస్తూన్నారని, మీ యింట ఆప్రయత్నములు జరుగు చున్నవని అప్పుడే నేనుకూడ ఒకమాట అందించాను. పాపం—ఆ

అనంతంగారూ, ఆయన భార్యకూడ ఈ వివాహానికి అంగీకరించి మీ తండ్రి అడగడమే ఉంటే యిన్వసిద్ధముగా యున్నట్లు సూచించారు— ఇప్పుడు నీ తండ్రి మూర్ఖత అనంతంగారికే గాక నాకు కూడ పెద్ద పరాభవానికి కారణమైంది—"

"త్రోవగానక యోచనతో దిగాలుపడే నన్ను నీమాటలతో మరింత బాధను కలుగచేస్తున్నావు. నా తండ్రిని అంగీకరింపచేయడానికి అన్ని విధముల ప్రయత్నములు చేశాను. కాని—ఆయనతో యిహ లాభంలేదనే నిశ్చయానికి కూడ వచ్చివేశాను. వేరుమార్గంకోసం—"

"వేరుమార్గంఏముంది!—ఈ ప్రయత్నంనుంచి విరమించుకోవడం కంటె వేరుమార్గం ఏముంటుంది!—నీవు ఆమెను నమ్మించి మాట యిచ్చావ్. పైగా ఆమెచేత నీవేకావలెనని తన తలిదండ్రులకు వేధించి చెప్పించావ్. ఇప్పుడునీకు సాధ్యముకాలేదని చల్లగా చెపుతూన్నావ్. మొగవాడవు నీకేం! ఆడదానిమాట జారి బయటపడిందంటే ఆమెకు జీవితం అంతా అపనింద కాకఏమౌతుంది!—అశక్తుడవై చేతగానిపనికి పూనుకొని అన్యపుణ్యములెరుగని ఆపిల్లను నిందకు పాల్పర్చావు—"

"సుందరం!—క్షమించు—నీకాళ్ళమీద పడతాను. అవును. నావల్ల ఆమెకు ద్రోహంజరిగింది. చెప్పు—ఆమెకోసం ఏమైనాచేస్తాను. ఆమెను నా తండ్రిఆజ్ఞఅక్కరలేకుండానే వివాహమాడగలను. వారు మాటయిస్తే యిప్పుడే అనంతంగారి దగ్గరకు వస్తాను. ఆయనను నేనే కోరుతాను—"

"అలాజరుగదు. ఇహ ఆయనమీతో సంబంధమునకు నియ్యకొనరనికూడ తెలసింది. నీకోరికతో యిచ్చేంతఅవసరం వారికేముంది!—అప్పుడే అనేకమంది అడుగుతూవ్నారు ఆ అమ్మాయిని. కాని—ఆమె ఆ వరులను త్రోసిపుచ్చు చుండడంచేతనే పెండ్లి యింతకాలం నిలుప చేయబడింది—"

"సుందరం!—నా యిష్టతతో వివాహం జరిగించడంవల్ల వారికి తూనాలి ఏముంటుంది?—చంద్రం నన్నే కోరినప్పుడు ఆమెను నాకే యిచ్చి వివాహం చేయడంలో ఆక్షేపణ ఏముంటుంది?—"

"పెద్దయిండ్లకు అక్షేపణే. ఒక్కకుమార్తె వివాహం వైభవంగా చేసుకొనేవారికి ఈ తగవులు బొమ్మలాటలో వరుడు దొరకనట్లు విరోధుని కుమారునికే ఆయనపిల కట్టిపెట్టాలి!—శ్యామ్!—ఇహ ఆ ప్రయత్నములు వదలుకోవాలి నీవు. ఇవిజరుగని విఫలయోచనలు—ఆ అవకాశం అప్పుడే జారిపోయింది —"

"సుందరం!—ఇహమార్గంలేదా?—ఈ అపరాధం నాదే అంటారా?—నా తండ్రి మూర్ఖతకు నాకా శిక్ష?—"

"అంతవరకు యోచించేదెవరు?—ఎవరి గౌరవములకు వారు ప్రాకులాడడమే కదా ఇప్పటిప్రపంచంలో జరుగుతూండేది. ఆయోచన అక్కర్లేకుండానే లవంగిపురం మైనరు జమీందారుగారికి చంద్రంను యిచ్చు ఏర్పాట్లు జరిపిస్తూన్నారు."

"చంద్రం వప్పుకొందా?" "ఏమిచేస్తుంది!—శక్తివంచనలేకుండా ప్రయత్నించింది. తనప్రయత్నంలో నెగ్గింది. నీవు ఓడిపోయావు. ఇహ మరియొకరిని చేసుకొనడంకంటె ఆమెకు గత్యంతరం ఎక్కడిది!—పైగా ఆమె తన తలిదండ్రుల గౌరవంకోసం ఆమె ఆ పెద్దసంభంధమును వప్పుకొని తీరాలి."

"సుందరం!—ఇహనిరాశతో నేను ఊరుకొనవలసిందేనా?—"

"నీకుమాత్రం ఏం?—రావుబహద్దూర్ వారి అమ్మాయి సుగుణను ఖాయపర్చారట. మళ్లీవారంలో నీవివాహంఅని కూడ విన్నాను."

"అవును. వారిప్రయత్నములు వారు సాగిస్తూన్నారు. నాకు మాత్రం యిష్టంలేదు."

"సుగుణలో మాత్రం లోటు ఏముంది!—చంద్రం అంత అంద

గత్తె కాకపోయినా, పెద్దచదువులు పేసుఅయిన విద్యావతి. నేటి నాగరికతా లక్షణాలను అలవరచుకొన్న యౌవనవనరాలు—"

"మనసులేని లక్షణాలు ఎన్నుంటే ఏమిలాభం?_నా పెండ్లి మాటకేం!—కాని—ఒక్క దానికి దిగులుపడుతున్నాను—" అన్నాడు తలవాల్చి యోచనగా_

"ఏమది?—"

"లవంగిపురం మైనరు జమీందారు త్రాగుబోతనీ, జూదరి అని కూడా విన్నాను. అట్టివానితో ఆమెవివాహం జరుగుతే చంద్రం భరించి కాలం గడపగలదా?—"

"ఏదో జరుగుతుంది. ఆమె అదృష్టానికి ఎవరు బాధ్యులు!_"

"తెలిసికూడ అట్టివివాహం జరుపడం అనంతంగారికి మాత్రం మంచిదా?—"

"ఇస్టేటు అంతా యిప్పుడే ఆయనే చూచుకొంటూన్నారట. వయసునకూడ చిన్నవాడు. నీకంటె మించిన ఈడుకూడ ఉండదు. అట్టివానితో వివాహానికి ఎవరుకూడ విచారించపనిలేదు_"

"చెడ్డఅలవాటులు ఆతనిభవిష్యత్తుకు వేరు పురుగులుకావా?—"

"కావచ్చును. కాని—ఆయన ఖర్చుకు మించిన ఆదాయంవచ్చునప్పుడు అట్టిస్వల్పవిషయములను ఎవరు యోచించరుగా!—అదిగాక_ ఆయనకూడ చంద్రం ఫొటోను చూచిన తరువాత ఈమెయే కావలెనని పట్టుదలగా కబురులుచేస్తూన్నాడు."

"ఆతని డబ్బునకాశించి చంద్రంకూడ ఆతసనే కోరుతోందన్న మాట!—"

"శ్యామ్!_అట్టిమాటలు నీవు అనకూడదు. ఆమె పవిత్ర హృదయంలో యిప్పటివరకు నిన్నేకోరుతోంది. అందుచేతనే యిప్పట్లో

పెండ్లి అక్కరలేదని విచారబుద్ధితో ఊరుకొంది చంద్రం. లేకుంటే ఈ పాటికే పెండ్లిప్రయత్నములు జరుగవూ?__"

"నేను చేయనినేరం నా మీదపడి నన్ను వ్యాకులపరుస్తూంది. మా తండ్రి మూర్ఖతకు నేను బాధ్యుడ నయ్యాను. ఈ నా దుర్దశను ఏమనుకోవాలో తెలియదు—"

"వెళతాను శ్యామ్. అక్కడ పనులుచూడాలి నేను. చంద్రం కొరకు మనసుపెట్టుకొన్న ప్రయోజనంలేదు. జరిగినదంతా ఒక కల. అదంతా మరచిపో!—నేను వెడతా—" నంటూ సుందరం ఆతనినుంచి విసరుగా వెళ్ళిపోయింది.

శ్యామలరావు ఏదో మోసాన్ని చేసినట్టు ఆమెమాటలలో ధ్వనించడంచేత ఆతడు మనసులో చాల బాధపడ్డాడు. చేతికిచిక్కిన చంద్రం జారిపోతూన్నందుకు అంతులేని ఆవేదనను అనుభవించాడు. ఆఖరుసారి చంద్రంతో, తననేరములేదని నిర్దోషిననే చెప్పుకొన మనసు కోరుతూన్నా, యిహ కలుసుకొనే అవకాశము లభించదనే నిరాశ వెనుకకు లాగుతూంటే శ్యామలరావు అలసినట్లు కళ్లు మూసుకొని గట్టిగా శ్వాసను వదలాడు__

దురదృష్ట వంతునకు చేయని నేరములుకూడ నేరములుగనే పరిగణింప బడాతాయనడానికి శ్యామలరావుస్థితి ఒక నిదర్శనముకాదా?

౪

శ్యామలరావు వివాహం రావుబహద్దూర్ రామగోపాలరావు గారి పుత్రిక సుగుణతో దుర్గారావుగారి పట్టుదలమీద జరిగిపోయింది

సుగుణ ఇంటరువరకు చదివిన విద్యావతి. అంత అందగత్తె కాకపోయినా పాశ్చాత్య నాగరికతవల్ల తెచ్చిపెట్టు అధునిక డికరేషన్సుతో సుందరిగనే లెక్కింపబడుతుంది. వయసు యిరువది సంవత్సరము

లకు మించి ఉండవు. పొడవుకుతగిన శరీరం కలిగి చూసువారిని కొంత వరకు ఆకర్షించకపోదు.

శ్యామలరావుకి వివాహం జరిగిన తరువాత చంద్రంకు పెద్ద జబ్బు చేయడం, ఆ జబ్బువల్ల ఆమె వివాహం ఆగిపోవడం జరిగింది.

చంద్రంకు ఆరోగ్యం చిక్కిన మరి రెండు నెలలకు ఆమె వివాహం మైసరు జమీందార్ లక్ష్మణబాబుతో జరిగిపోయింది.

లక్ష్మణబాబు వయసు యిరువదిరెండు సంవత్సరములకు మించి ఉండకపోయినా కొంచెంగా స్థూలకాయంకలిగి చక్కని ఛాయతో అందంగనే అగుపడతాడు. కాని__ఆయనతోకూడి తిరిగేసూటు రాయళ్లంతా త్రాగుబోతులు జూదర్లుకూడ. వారు లక్షణబాబును అన్నివిధముల చెడుఅలవాటులకు గురిచేసి రహస్యమందిరములో కుషామత్ కోసం నాట్యకత్తెలను పిలపించి, వాళ్ళు నాట్యంపోజులతో అందిచ్చే బ్రాందీ పానీయములను అందుకొంటూ ఆతనికి పూర్వం తెలియని జల్సాలను చూపి ఆతనిని ఆ అలవాట్లకు దాసుడ్ని చేసివేశారు. ఇస్టేటు చేతికి వచ్చినతరువాత లక్ష్మణబాబు అలవాట్లు మరీ పెచ్చు పెరిగిపోతూన్నాయి. అనుదినం బ్రాందీ పానీయం__స్నేహితులమధ్య వేశ్యలతో ఆడుకోవడం__కండ్లు తెలియని జూదం—అంతేపని__

ఆతనిని ఆవేశించిన దుర్మార్గులగు మేకవన్నెపులులగు ఆస్నేహితులు వేశ్యలతో లాలోచీ ఏర్పాటుచేసుకొని, ఆ వేశ్యలమూలంగా అనేకరకాలుగా మోసాల్నిచేయిస్తూ లక్ష్మణబాబును మత్తెక్కించి జూదములలో లక్షలాది పైకమును విలువగలరాళ్ళ ఉంగరాలను దోచుకొని పోయేవారు.

లక్ష్మణబాబు చాల జూదరి__త్రాగుబోతు అని తెలసిఉన్నా ఖర్చులకు తగ్గని ఆతని యిస్టేటు రాబడిని ఎరిగిన వాడగుటచే కాబోలు అనంతంగారు చంద్రంను ఆతనికే యిచ్చి వివాహం చేసివేశారు.

చంద్రంను యిష్టత్తో వివాహంచేసుకొన్న లక్ష్మణబాబు ఆమె కాపరానికి వచ్చినప్పటినుంచి ఆమెను ప్రాణప్రదంగా చూచుకొంటూ ఆమె సౌందర్యమును కన్నులుపండువుగా గాంచుచూ, ఆమె తనకులభ్యమైన అదృష్టానికి మనస్సులో అనేక విధాల ఆనందపడేవాడు. అతికాపీనంగా పువ్వులా కాపాడుకొంటూ అప్పటి నూర్జహాన్ అందం చంద్రం ముందు ఏపాటిదో అనుకొనే వాడు—

కాని—అతడు మామూలు పద్ధతిలోనే స్నేహితుల వీడకుండ తిరుగడం—త్రాగడం—జూదమాడడం ఉంటూనే ఉంది. విడువకుండ రాత్రులందుమాత్రం విధిగాచంద్రానికి గదిలో అటెండెన్సు యిస్తూండే వాడు.

మొదటిలో కొన్ని దినములు చంద్రం ముక్తసరి మాటలతోనే దినాలు దొర్లిస్తూ ఆచారప్రకారం సహజ గృహిణి లక్షణములతో ఆయనను గౌరపరచి కండ్లతోనూ నడతలతోనూ ఆహ్వానించి అతని పాదధూళిని శిరస్సున ధరించేది. ఆయన ప్రశ్నలకు క్లుప్తసమాధానములనే యిస్తూ ఆయన యిష్టతను అన్నివిధముల చెల్లిస్తూనే ఉండేది. లక్ష్మణబాబుగారి ప్రవర్తన పగలు మామూలు ధ్వారణిలోనడిచేది—

ఆదినం రాత్రి పది అయింది. లక్ష్మణబాబు ప్రతిదినం ఆపాటి వేళకు విధిగా యింట ఉండడం చంద్రం కాపరానికి వచ్చినప్పటినుంచి జరుగుతూండేది. కాని—ఆదినం రాత్రి పది అయినా ఆయన తిరిగి రాలేదు. చంద్రం భోజనంమాని ఆయనరాకకోసం ఎదురు చూస్తూ మేడమీాద తనగదిలో కుర్చీలో కూర్చుంది.

గడియారం అప్పుడే పదకొండుకొట్టి పదినిమిషములైంది. మెట్లమీాద లక్ష్మణబాబు వస్తూండే బూటు చప్పుడు అవడంచేత చంద్రం పమిట సవరించుకొని కుర్చీనుంచి లేచి నిలువబడింది.

లక్ష్మణబాబు తప్పత్రాగి తూలుతూ తలుపును పట్టుకొని కుర్చీలసహాయంతో మంచంమీద కూర్చొని కోటును దగ్గరకుర్చీ మీదకు గిరవాటు వేశాడు.

చంద్రం ఆయనకు ఏమీ సహాయం చేయకుండగానే దూరంగా నిలుచుని ఆయనవంక చూస్తూంది.

"నారాణీ!—యింటిలో నౌకరులు ఎక్కడ?—"

"—ఈ వేళలో నౌకరుల పనేముంది?— నేను ఉన్నానుగా మీ నౌకరును."

"నీవు నా నవ్కురువా?—చంద్రా!—ఎన్నడైన నిన్ను అలా అన్నానా?—ఓవేళ—త్రాగుడుమైకంలో ఎన్నడైనాఅంటేక్షమించు—"

"మీరు నన్ను ఎన్నడూ అని యుండలేదు. నేనే చెపుతూన్నాను నేను మీ నౌఖరునని—"

"కాదు దేవీ—నీవు నారాణివి." అనిఅతడు మంచంమీదనుంచి కదలలేని స్థితిలో అక్కడనుంచే ముహంత్రిప్పి ఆమెవంక చూచి అంటూంటే ఆతనిమాటలకు ఎట్టి సంతోషాన్నికూడ ముహంలో చూపకుండ చంద్రం తలవంచుకొని జేలగా నిలువబడింది.

"దేవీ!—భోజనం—"

"ఇచ్చటకే తీసుకుని రమ్మని—"

"అవును. ఇచ్చటికే రావి చాలి." అని ఆతడు చెపుతూంటే చంద్రం తలవంచుకొనే నడుస్తూంది బయటకు—"

"ఆగు దేవీ!—ఎచ్చటకు నీవు?—"

"మీకు భోజనం తీసుకొని వచ్చేపనిమీద వెడుతూన్నాను."

"అదిగో కాలింగ్ బెల్!—అప్పొచ్చినొక్క ఆదాసిని యిచ్చటకే పిలువ కూడదా?—"

చల్లబడిన ఆ పదార్థాలు మీకు పెట్టించ నిష్టంలేక నేను వెడుతూన్నాను. ఆరోగ్యమునకు భంగముకాని పదార్థములను నేనే తెచ్చుటకు__"

"దేవీ!—నీవు యిచ్చటనే నా దగ్గరఉండాలి. నాకు యివ్వ దలచిన పదార్థములు యిచ్చటనుంచే ఆదాసీలకు తెలియపర్చు—మన శ్యాంతి కోసమేగా నీ దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాను!—రాత్రివేళ ఎంతమత్తులోనైనా నీవు జ్ఞప్తికివస్తావు చంద్రం. ఆదెబ్బతో యిహా వెను మాడకుండ నీగదికి పరుగెత్తుకొని వస్తాను—" అని ఆయన ఏమో చెపుతూండగనే, ఆమె కాలింగ్‌స్విచ్ నొక్కడంచేత దాసీరావడం, ఆమెను భోజనఫలహారములు తీసుకొని వచ్చు పనిమీద చంద్రం నియోగించడంకూడ జరిగింది.

మరి రెండునిమిషములలో దాసి గదిలో వంటకములనుఉంచి వెళ్ళింది.

"ఇవి__వేడిపదార్థములు. ఇవితీసుకోండి__"

"చంద్రం!—నేను ఎక్కువతీసుకోనలేను. ఈకాస్త చాలును."

"నిషాపదార్థములతో కడుపు నిండినప్పుడు భోజనం యింతకంటె ఎక్కువ వెళ్ళదని నాకుమాత్రం తెలియదూ?—"

"కోపిస్తూన్నావా దేవీ?—"

"లేదు. కావలసినవి తీసుకోండి—"

"నీ భోజనం అయిందా?—"

"____"

"మాట్లాడవేం?__నాకోసంయిలా ఎదురుచూస్తూ భోజనం మాని కూర్చుంటే ఆరోగ్యమునకు దెబ్బకాదూ?__అలాజరుగకూడదు.

నాకొరకు నీవుచూస్తూ భోజనంమానకూడదు. నాకు ఒక నిర్ణయంలేదు భోజనంతీసుకోవడంలో. ఒకొక్కప్పుడు భోజనము

అక్కర్లేకుండానే దినాలు నాకు తెలియకుండ గడచిపోతూంటాయి. అందువల్ల నీవు నాకోసం చూడడంమంచిదికాదు—"

"భర్తతోడిదే భార్య జీవితం. మీరుఎలామానుతే నేనుకూడ అలా మానడానికే ప్రయత్నిస్తాను."

"దేవీ!—అలా మొండిపట్టు పట్టకూడదు. నాముందు నీవుకూడ భుజించాలి. దాసిని నీభోజనంకూడ తీసుకొని రమ్మను—"

"మీరు వదలిన ఫలహారములు నేను—"

"మా యింట్లలో ఆ అలవాట్లు పనికిరావు. నీవువేరుగా తీసు కోవాలి. ఎవరిఆరోగ్యం వారు చూచుకోవడం ముఖ్యవిధిగా చూచు కోవడం మాలో ఆచారం. నీవుకూడ మా ఆచారములనే అనుస రించాలి."

"ఈ దినమునకు మాత్రం మీరువిడచిన పదార్థములనే—"

"వద్దు. నీకు తెలియదు. నా నోటివాసనకు నీవు అలవాటు పడని దానవు—"

"అలవాటు పర్చుకోవడంనాధర్మం—"

"దేవీ!—"

"—మీరు ఆపాదు మత్తు పదార్థములు విడచువరకు నేను మీరువిడచిన పదార్థములనే భుజించ స్థిరపరచుకొన్నాను—"

"దేవీ!—ఎన్నడూ నీనోటివెంట మాటలను పూర్తిగా వినని నేను ఈ దినం చాలమాటలను వింటూన్నాను."

"సాహసంలేక మనసులో బాధపడుతూ భరించి మౌనం దాలు స్తూన్నాను—" అంటూ చిన్నమాటలతో తెలపంచుకొంది. వంచుకొన్న కండ్లనుంచి ఒకటి రెండు కన్నీటిచుక్కలు ఆ కొమపమిటమీద పడి యింక డం ఆతడు చూచాడు.

"చంద్రం!—ఏడుస్తూన్నావా?—నీవు నామాటలలో ఏమైనా

కష్టంకలిగిందా!—" అని ఆయన కదలలేనిస్థితిలో కూర్చున్నచోటనుంచే అడుగుతూంటే మాటరాక చంద్రం వెక్కి వెక్కి ఏడ్చింది.

"చంద్రం!—ఈ దినం నీలో క్రొత్తవి తెలియబడుతోంది. ఎన్నడూ లేని మాటలుకూడ చక్కగా వినగలిగాను. నీమాటలతో నన్ను ఆనంద పరుస్తూన్నావని సంతృప్తిపడుతూంటే మళ్ళీ ఈ ఏడ్పు ఎందుకు!— చెప్పు—నానేరం ఉంటే నన్ను శిక్షించు__"

"ఈ స్థితిలో మీ దగ్గరకుచేరి సేవచేయలేని నా అసహాయ స్థితికి దుఃఖపడుతూన్నాను—"

"అంటే?—నాకర్థంకావడంలేదు"

"మీరు నాకు ఈస్థితిలో ఎర్రని కళ్ళతోనూ, చినిగిన నొక్కా తోనూ భయంకరముగ కనబడుతూన్నారు. మిమ్ములను మామూలుగా నేను చూచే మార్దవం యిప్పుడు కనబడుటయే లేదు—"

"అవును. అసలు ఈస్థితిలో నీముందు ఎదురుబడుటకు భయ పడ్డాను. కాని—నీదగ్గరకు రాకుండ ఉండలేకపోయాను. చంద్రం__" అని ఆతను చెపుతూంటే సానుభూతి చూపే మాటలు ఆమెమాట్లాడ లేదు

రెండు నిమిషములు నిశ్శబ్దం—

"దేవీ!—నీవు అలా కంటనీరుపెట్టడం నాకిష్టంలేదు. నీకష్టమును ఎరిఁగిస్తే యిహముందు సవరించుకోఁటాను—"

"మీరు నన్నువిడచి వెళ్ళకూడదని కోరుతున్నాను"

"అంటే!—నీకెందుకాభయం?—నేను నినుంచి వేరు అవుతా నా?—"

"కాదు. ఆపాడుస్నేహితులను కూడనీయగోరుటకే మిమ్ములను నా చెంత ఉండునట్లుగా కోరుతూన్నాను—"

"వారులేనిది నాకు కాలం దొర్లడం ఎలా?—"

"గృహాభోగములుగు లేవా?—వేళబుచ్చుటకు యిటటు వ్యవహార ములు లేవా?—"

"గృహ భోగములు లేవా?—వేళబుచ్చుటకు యిస్టేటు వ్యవహారములు లేవా?—"

"వ్యవహారములు చూచుకొను నిమిత్తం స్నేహితులను విడగొనడం మంచిదా?—"

"రెండు చేతులు కలసినప్పుడు కదా చప్పట్ల శబ్దం. ఒక చేతితో చప్పట్లు కొట్టవలా వీలువడదో దుస్సాంగత్యం వీడిన ఎడల క్రమంగా అలవాట్లుకూడ అలానే మానగలవు."

"దేవీ!—పాపం వారు నన్ను నమ్ముకొని, నా ఆనందంకోసం వారు అన్ని ఏర్పాట్లు చేస్తూంటారు. అట్టివారిని అకారణంగా—"

"అకారణమా?—కాదు. దుష్టసాంగత్య కారణంగనే మీరీస్థితిలో ఉన్నారు. మీరుమారాలి. మంచివారిని ఆహ్వానించి అట్టివారి స్నేహమే పట్టాలి. అప్పటికిగాని నాకు మనశ్శాంతి గాని, ఆనందం గాని ఉండదు. అప్పుడే నాకు తృప్తి."

"చంద్రం!—నీఆజ్ఞలో నీ ఆనందంకోసం నడువాలని ఎప్పటినుంచో నేను అనుకొంటూంటాను. నూర్జహాన్ శిక్షణలోని రాజులా మెలగాలనే సరదా నాకు అప్పటినుంచి కలుగుతూనేఉండేది. కాని—నారాణి అందంలో తప్ప బుద్ధిలో అంతటిది కాదేమోనని ఆలోచించి నిరాశపడ్డాను. మాటలులేని ముగ్ధత్వమును చూచి నీప్రేమ పూర్తిగా నా పట్ల లేదేమోనని కూడ తబ్బిబ్బు పడ్డాను—"

"అలా అనకండి. మీరే నా దైవం—మీరే నా ప్రేమమూర్తి. మీకంటె నాకు ఈప్రపంచంలో ప్రేమించదగినది మరేదికూడ లేదని మనఃపూర్వకముగా ప్రమాణముచేసి చెపుతూన్నాను."

"దేవీ!—నిన్ను అనుమానించి అనుటకాదు. క్రొత్తవాడను అవ

డంచేత క్రొత్తస్నేహంలో నీప్రేమపూర్తిగా నాకు లభ్యము కాలేదని మాత్రం అనుకొన్నాను. మొన్నటినుంచి మా చంద్రం పూర్తిగా నన్నే ప్రేమిస్తుందని నిశ్చయంలోనికి రాగలగాను. ఈ దినం నారాణి సూర్యహార్ తెలివికి తీసిపోదనికూడ గ్రహించుకొంటూన్నాను—"

"నాలో ఏమి తెలివిని గ్రహించగలిగారు?—"

"తిరిగేస్నేహితులను బట్టి ఆమనిషి. గుణాలు చెప్పవచ్చునే పెద్దల మాటలను ఆదర్శంగా తీసుకొని నాలో మార్పుచేయడానికి యిప్పటి మిత్రులను గీడమనే నీమాటలు నా కర్థమైనాయి. కాని—కారణం లేకుండ యిప్పటివారి స్నేహం తృణీకరించడంకు నామనస్సు అంగీకరించ కుండా ఉంది."

"కూడనిపనులు మీచేతచేయిస్తూ నీతిగౌరవాలకు హానికలుగ చేసే దుష్టులు మిత్రులు అంటే నేను ఒప్పుకోను. వారుశత్రువులు. వారిని బహిష్కరించాలి. వారితో మీరు తిరుగడం యిలా యిస్టేటు పనులను ఉపేక్షచేసి అరాచక ప్రవర్తనలతో తిరిగే మిమ్ములను ఏలా మార్పుచేయగలనా అనే భీతితోనే—ఆలోచనలతోనే మీతో మనసుయిచ్చి మాట్లాడలేక పోయేదానను. అట్టి దుష్టఅలవాట్లను అస హ్యించుకొనే నేను అంతకంటే ఏమమాట్లాడ గలుగుతాను!—భరించ రాని హృద్వేగముతో మిమ్ములను మంచిత్రోవకు తెచ్చుకొనే బాధ్యత నాదేకాబట్టి పట్టుదలగా ధైర్యంవహించి మీ ముందు యింతగా మాట్లాడుతూన్నాను. క్షమించండి—"

"వర్షము కురసి వెలసినట్లయిందీ ఆనందపడుతూన్నాను. నీకు కష్టంకలిగింపకుండ తిరుగడానికే ప్రయత్నిస్తాను. నాకర్థం అయింది. నేను చేసేది తప్పుపని అని మాటవరసకైనా ఎప్పుడూ ఒక్కడైనా అని యుండలేదు. వారు గుంజుకుపోవడంలో ఫేసేఎత్తులు యిప్పుడు గ్రహించుకొంటూన్నాను. త్రాగినప్పుడే జూదం ఆడించడం, ఆ ఆటలో

నాకు ఓటమిచూపడం. అర్థమైంది. ఆనాడే అర్థంఅయింది వారి దురా గతం. కాని—ఏమిచేయను!—వాళ్లకి లొంగిపోయాను. వాళ్ళు లేక పోతే నాకు ఆనందమే ఉండదేమో అన్న వెర్రిలో ఆగిపోయాను. వారితోడిదేనాజీవితంఅని క్రిందటినిమిషంవరకుకూడ అనుకొన్నాను"—

"అబద్ధంలో తీపిఉన్నట్టే దుష్టసాంగత్యంలో వెర్రిఆనందం అగు పడుతుంది. చివరకు దానివల్ల ఎన్నోచిక్కులకు—"

"నిజం, చంద్రం!—రేపటినుంచి సంస్థానం దేవిడిలోనికి అడుగు పెట్టకూడదని ఉదయమే వార్తపంపుతాను—"

"సంతోసం. ఇహామిమ్ములను నావారిగా చేసుకొనగలనను ఆశ యిప్పుడు కలుగుతోంది. భోజనం చేయండి—"

"నీవు నాతో కలసి బుజిస్తే ఆనందిస్తాను—" అని లక్ష్మణ బాబు మత్తు ఎక్కినవాడిలా మాట్లాడుతూంటే చంద్రం ఆతడు బుజి స్తూన్న పళ్లెం ముందికి నడచింది.

"వద్దుచంద్రం. ఈ బ్రాంధిచేయి దీనిలో ముంచాను. నీవు తీసు కొని యిముడ్చుకొనలేవు—"

"పరవాలేదు. మీరు ముట్టుకొని విడచినది అమృతంలా అందు కొని తిన గలను—" అంటూ ఆతనిపళ్ళెంలోని రొట్టెముక్కల్ని విరచు కొని తింటూంది చంద్రం.

ఇద్దరిచేతులు పళ్ళెంలో కలుసుకొన్నాయి. తోడనే ఒకరినొకరు ఒకేమ్మారు చూచుకొనడంలో వారి కండ్లుకూడ కలుసుకున్నాయి. చంద్రం ఆ చూపును మల్లించుకొనలేక ఆచూపులోనే నవ్వింది. ఆతడు చంద్రంను ఎడమచేతితో దగ్గరకులాగుకొని వంచుకొన్న ఆమె చెంపను దగ్గరకు లాగుకొని ముద్దులతో సంస్కరించాడు. ఆతనిచేష్టలకు ఎదురు తిరగకుండ చంద్రం అంత అందంతోనూ ఆతనికి లొంగిపోయింది. లక్ష్మణబాబు కుడిచేతితో పళ్లెంను ప్రక్కకుత్రోసి, తొందరగా

విధాల ప్రయత్నించింది. కాని—అతడు తనశాంతికి భంగంకలుగచేయ వద్దని ఆమెను అదిరించి వేసేవాడుకూడ. విద్యావతి అయిన సుగుణ కూడ ఆతనిని నిర్లక్ష్యంచేసి వారిభాగ్యంమీద అధికారాలు తీసుకొని చలాయిస్తూండేది. శ్యామ్ తన భాగ్యాన్నిగాని భార్యనుగాని కన్నెత్తి చూచుకొనేవాడేకాడు. అతని ప్రవర్తన క్రమక్రమంగా దుర్గారావు గారికి విచారం కలిగించింది.

శ్యామ్‌యొక్క అంతరింగిక విచారకారణాన్ని సుగుణ తన మామ ద్వారా విని అసూయపడింది. ఇతరకాంత ప్రేమలో చిక్కి తన్ను నిర్లక్ష్యంచేసే భర్తచర్యలకు ఆమె హృదయం ప్రతీకారంకోసం పరుగులు సాగించింది. తనభర్తను పరాభవింపకోరే ఆమెబుద్ధికి ఏమీ యోచన అప్పట్లో చిక్కక ఊరుకొంది. తరువాత ఒకటిరెండుమారులు చంద్రం విషయంలో సుగుణ తన భర్తతో వాదించడం అపజయంపొందడం కూడ జరిగింది.

శ్యామలరావు పట్టుదలగా శాంతికోసం చంద్రం కట్టించినపెద్ద ఆసుపత్రిలో డాక్టరుగా ప్రవేశించాడు. తలమీద బలమైన గాయము లు తగలడం చేతను, గాజుపెంకు కడుపులో గుచ్చుకొన్న కారణంచేత చేసిన ఆపరేషనువల్లనూ లక్ష్మణబాబు మూడుమాసములు మంచం మీద ఉండిపోయాడు.

మొదట మూడుదినములలోనూ ఆ పసవాడు బ్రతికడేమో అన్నభీతితో చంద్రం చాలమంది సద్దనులను డాక్టర్లనూకూడ స్వయంగాపిలిపించింది. ఆసమయంలో మరునకుండ శ్యామలరావుకికూడ కబురుచేసింది చంద్రం. అందరుడాక్టర్లు శక్తివంచన లేకుండ పనిచేస్తూన్నారు. శ్యామల రావుకూడ పేషెంటు విషయంలోఎక్కువశ్రద్ధవహించి పనిచేస్తూన్నాడు.

శ్యామలరావుచేతిమీదనే లక్ష్మణబాబు కడుపు ఆపరేషన్ చేయబడి గాజుపెంకు తీసివేయబడింది.

[illegible]
[illegible] విద్యావతి అంటే [illegible]
[illegible] అధికారాలు [illegible]
[illegible] భార్యనుగా [illegible]
[illegible] అతని ప్రవర్తన క్రమక్రమంగా దుర్గాంబ
గారికి విచారం కలిగించింది.

శ్యామలయొక్క అంతరంగిక విచారకారణాన్ని సుగుణ [illegible] ద్వారా విని [illegible]. ఇతరకాంత ప్రేమలో చిక్కి తన్ను నిర్లక్ష్యంచేసే భర్తలకు ఆమె హృదయం ప్రతీకారంకోసం పరుగులు సాగించింది. తనభర్తనుపరాభవింపకోరే ఆమెబుద్ధికి మా [illegible] అప్పట్లో చిక్కక ఊరుకొంది. తరువాత ఒకటిరెండుమారులు చంద్రం విషయంలో సుగుణ తనభర్తతో వాదించడం [illegible] కూడా జరిగింది.

శ్యామలరావు పట్టుదలగా శాంతికోసం చంద్రం కట్టించినపెద్ద ఆసుపత్రిలో డాక్టరుగా ప్రవేశించాడు. తలమీద బలమైన గాయము [illegible] తగలడం చేతను, గాజుపెంకు కడుపులో గుచ్చుకొన్న కారణంచేత చేసిన ఆపరేషనువల్లనూ లక్ష్మణబాబు మూడుమాసములు మంచం మీద ఉండిపోయాడు.

మొదట మూడుదినములలోనూ ఆయన బ్రతికేడేమో అన్న [illegible] చంద్రం చాలనుంది సర్జనులను [illegible] స్వయంగా పిలిపించింది. ఆసమయంలో మరువకుండ శ్యామలరావుకోసం [illegible] చంద్రం అందరూ [illegible] పనిచేస్తూనే [illegible] శ్యామల రావుకూడ [illegible] విషయంలో ఎక్కువశ్రద్ధవహించి పనిచేస్తూన్నారు.
[illegible] లక్ష్మణబాబు కడుపు ఆపరేషన్ [illegible] చేయబడింది.

ఆస్పత్రులులో వారంరోజులు ఉంచబడిన తరువాత లక్ష్మణబాబు బంగళాకు గొనిపోబడ్డాడు.

మూడుమాసములైంది. లక్ష్మణబాబు యిప్పటికినీ మంచం మీదనే ఉన్నాడు. కొందరు డాక్టరు స్నేహితులను వెంటబెట్టుకొని శ్యామలరావు అనుదినమూ రెండుపూటలూ పేషెంటునుచూచి తగిన చికిత్సావిధానములు చెప్పి వెళుతూండేవాడు.

లక్ష్మణబాబుకి కూడ శ్యామలరావుపట్ల ప్రత్యేక గౌరవం ఏర్పడింది. ఆయనతో తనగాయముల విషయములో మాట్లాడి వేగం వేగం మాన్ప ప్రయత్నించమని కూడ అప్పుడప్పుడు దైన్యంగా చెప్పుకొనేవాడు జమీందారుబాబు. శ్యామలరావుకూడ ఆతనికి తనమాటలతో ధైర్యాన్ని గరపి వెళ్ళి పోయేవాను—

ఆదినంమామూలుగా చూచిపోవ వచ్చిన శ్యామలరావుని ఓ నిమిషం ఆగవలసినదిగా లోననుంచి హాలులోనికి కబురు వచ్చింది.

ఆపెద్దహాలులో శ్యామలరావు ఒక్కడేకూర్చొని ఉన్నాడు— తక్కినడాక్టర్లు ఆతనివద్దనుంచి సెలవుతీసుకొని వెళ్ళి పోయారు.

మరిఐదునిమిషములలో ద్వారంఎదుట తెరవెనుకనుంచి ఈ మాటలు వినిపించాయి—

"శ్యామలరావుగారూ—నమస్కారం. మాకృతజ్ఞతను ప్రత్యేకంగా మీకు తెలుపుకొనడానికే మిమ్ములను ఆపాను."

"ఎవరూ?—చంద్రమా?—"

"అవును. నేనే—"

"మళ్ళీ చంద్రతో కలిసి మాట్లాడే అదృష్ట కలిగినందుకు ఆనందిపడుతూన్నాను—"

"మీరు ఆసుపత్రిలో బనిచేసి బీదల ఆదరాభిమానములను చూరగొంటూ న్నట్టుకూడ విన్నాను. మీజీవితంకూడ వారివిని యోగా

నికేళ్ళు ఖర్చుచేస్తూన్నట్టుకూడవిని మీత్యాగశీలతకు అభినందిస్తూన్నాను—"

"చంద్రం!—నాజీవితం అంతా నీ ఆనందంకోసం త్యాగం చేయ దలచాను—అందుచేతనే నీ ఆసుపత్రిలో నాఉద్యోగం—ప్రజాసేవ—"

"అదేమిమాట శ్యామ్‌బాబూ!—మీరు మీ భార్యలో గృహస్థులై ఉండడం నాకిష్టం."

"అంతటి అదృష్టం నాకులేకుండా చేసారు మాన్నాగారు—"

"అదంతా స్వప్నవృత్తాంతంగా మాత్రమే ఎంచాలి మీరు. ఆ యోచనలతో మనసును పాడు చేసుకోనడం మంచిదికాదు. నా ఆనందంకోరదలచుకొంటే మీరు ఒక యింటివారై ఉండడంనాకిష్టం—"

"క్షమించు చంద్రం! ఆపని నావల్ల జరగదు. నాలో అన్ని శక్తులు నశించాయి. పరోపకారంలోనే నా జీవితం దొర్లిపోవాలి—అందుచేతనే నీ ఆసుపత్రిలో డాక్టర్ని."

"మీరు బాగా నీరసించిపోయారు."

"అవును. గాలిని గంతులువేయించే అప్పటి నీ నవ్వులు—వాగ్దానాలు జ్ఞప్తికి వచ్చినప్పుడల్లా గుండెబలం తగ్గి నన్ను నీరస స్థితిలోనికి తీసుకొనివచ్చి వేశాయి. కృంగిపోయాను. లోకం నిస్సారంగా—అందవిహీనంగా కనబడ్డది. చేయని నేరమునకు శిక్షింపబడ్డాను—"

"శ్యామ్‌బాబూ!—నా మనసును కలచివేసేమాటలు మాట్లాడకండి—"

"ఆశించాను—అర్థించాను—ప్రార్థించాను. కాని—ఏమిలాభం!—నా ప్రాణాల్ని లాగివేశారు. జీవచ్ఛవంగా ప్రపంచంమీద నన్ను ఏకాకిగా విడచివేశారు. ఇహా నాజీవితంలో తృప్తి ఏముంటుంది?—"

"శ్యామ్!—విచారించకు. నా వల్ల నీవు జీవితంఅంతా ఈవిధంగా విచారపడుతూన్నావంటే నాకు కూడ మనశ్శాంతి ఉండదు—"

"చంద్రం!—ఒక్కటికోరుతూన్నాను—కాదుజ్ఞప్తికి తెస్తూన్నా"

"ఏమది?—"

"నేను కోరినప్పుడల్లా అనుభవడగలననే ఆప్పటి నీ వాగ్దానం యిప్పుడు చెల్లించుకోవాలి నీ సుందరం విగ్రహాం కన్నులపండువు — చూచి ఆనందించగలను. అదే తృప్తి —"

"శ్యామ్‌బాబూ!—నీవు అలా కోరడం ఉచితం కాదు. భారత సతికి గౌరవం యివ్వాలి నీవు. నేను ఒకరిభార్యను. ఇప్పుడు నీ సోదరిని. సోదర భావంతోనే యిప్పుడు నీతో మాట్లాడుగలుగుతూన్నాను శ్యామ్! —నీవు నన్ను వేరుగా అర్థంచేసుకోన కూడదు—"

"చంద్రం!—నేను వేరుబుద్ధితో చూడదలుచుటలేదు. సృష్టి, సౌందర్యములను చూచి ఆనందించడానికి అందరికీ హక్కు ఉంది. ఆనందంకోసం నిన్ను—"

"శ్యామ్!—నాభర్తకు యిష్టంలేని పనులను నేను చేయలేను కదా!—క్షమించు. ఇహ నన్ను చూడాలనే ఆశకూడ నీవు వదులుకోవాలి. జనానాకాంతలను చూడగోరడం మంచిదికాదు—"

"క్షమించు చంద్రం!—నీ నిగ్రహశక్తికి అభినందిస్తూన్నాను. నీవు నాసోదరివి నాసోదరిగనే యిహముందు తలుస్తాను. నేను వెళుతూన్నాను. ఇహనీవుకూడ నన్ను ఎన్నడూ చూడలేవు—" అంటూ శ్యామలరావు వెళ్ళిపోతూంటే చంద్రం తెరచాటునుంచి ఈవలకువచ్చి

"శ్యామ్‌బాబూ!—ఎక్కడికి?—ఏమిచేసుకోన దలచావ్?—" అని రెండడుగులు ముందుకు సాగించి అడుగుతూండగనే శ్యామ్ వెనుతిరిగి చూడకుండానే విషాదంగా నడచిపోయాడు.

వెళ్ళిపోయే ఆతనివంక దీక్షగా చూస్తూన్నప్పుడు కన్నీళ్లు ఆమె చెంపల మీదనుంచి శిలచేసుకొన్న ఆ సుహృదయంమీద పడి మహామంత్రోదకాలవలె ఆమె మనసును కరిగించు ఆతనిపట్ల దయను చిగిరింప చేశాయి.

౬

"ఎవరవు నీవు?—"

"మీకు ట్రీటుమెంటు సాగించే డాక్టర్ శ్యామలరావుభార్యను నేను—"

"ఏమికావలసి వచ్చారు మీరు."

"మీతో ఒక రహస్యవిషయం మాట్లాడ వచ్చాను నేను."

"రహస్యమా?—"

"అవును."

"ఏమది?—"

"మీ భార్య ఎక్కడ?—"

"ఆమెతో పనేమి?—"

"మనము మాట్లాడుకొనునప్పుడు ఆమె యిచ్చటకు రాకూడదు—"

"ఇహ యిప్పుడు ఆమె రావలసిన పనిలేదు. మీరు చెప్ప వచ్చును."

"మీభార్యను మీరు గట్టిగా నమ్ముచున్నారట కదు!—"

"కాకేమి?—"

"ఆమెమాటమీదనే మీరు నమ్మిచరిస్తారటకదూ?—"

"ఈ మాటలకు భావం నాకు స్ఫురించడంలేదు."

"వినండి. శ్యామలరావును మీక్రొత్త ఆస్పటలుకు డాక్టరుగా నియమించినది ఎవరు?—"

" నా అనుమతితో చంద్రమే."

"ఊ!—శ్యామలరావుతో చంద్రంకుగల పూర్వ అనురాగం సంగతి మీకు తెలియునా?—"

"చంద్రంకు అతనిమీద అనురాగమా?—"

"అవును. మొదటలో ఆతనినే వివాహం చేసుకొన గోరిందామె. కాని—తమ తండ్రుల విరోధకారణంగా ఆవివాహం ఆగింది. అందు చేతనే ఆమె వివాహం మీతో—"

"ఇప్పుడుకూడ చంద్రం ఆతనిని కోరుతూందా?—"

"అట్టికోరిక లేనిచో యింతపెద్ద ఆసుపత్రిలు ఏల కట్టిస్తుంది!— ఆతనినే పెద్దడాక్టరుగా ఆసుపత్రికి ఏల నియమిస్తుంది!—పైగా మీ పరిచయం కలిపి యింటికి రప్పించుకొనడానికి ఆతనిచేతనే మీకు వైద్యం ఏల చేయిస్తూంది!—రహస్య పరిచయాలు ఏల కలిగించుకొంటుంది!—"

"చాలు. చంద్రంను చెడుగా నేను నమ్మలేకుండా ఉన్నాను. నా హృదయంలో హాలాహాలం ఉంచి పోవచ్చిన పిశాచివినీవు. చంద్రం నా దేవి. నా చంద్రం నన్ను అన్నివిధముల ప్రేమించి కాపాడుతూన్న కామధేనువ—"

"పిలిపించండి నిజం తెలుస్తూంది. మీ యింట చంద్రం కను సన్నలో మెలగే సుందరానికి యివన్నీ తెలుసు. దాని ద్వారనే వారి యిద్దరి కలయికలు యిప్పటికికూడ జరుగుతూన్నాయి—లేకుంటే ధనికు డగు ఆయన మీవద్ద జీతానికి ఏలారావాలి?—"

"సుందరంకూడ సాక్ష్యమా?—"

"అవును. ఆమెను నిలదీసి అడిగి నిజం తెలుసుకొండి. తక్షణం శ్యాముని ఉద్యోగంనుంచి తొలగించి మీభార్యను ఆతని బారి పడ కుండ రక్షించుకొండి. ఈమాటలు చెప్పడానికేవచ్చాను. నిజంతెలుసు కొండి—నేను వెడుతున్నాను—"

"ఆగు. ఇదినిజమా?—చంద్రం ఆతనిమీద ప్రేమచేతనే ఆస్ప టులును కట్టించిందా?—"

"అవును. సుందరంవల్ల అన్నీ తెలియగలవు. నేను వెడుతూ న్నాను—" అంటూ సుగుణ అచ్చటనుంచి ఆతని సెలవు అక్కర్లేకుం